కథ

# దారి తప్పిన యువత

వీరాజీ

లంచ్ అవర్ తర్వాత క్లాసు మొదలయింది.

"వసంత్ ఏడి?" మధ్యాహ్నం క్లాసు మొదలవుతూనే ముందు వరుసలో కూర్చునే కుర్రాడు కనబడకపోవటంతో అడిగింది, పి.ఎస్. (ఫిజికల్ సైన్సెస్) టీచర్ మిస్. కపర్ధిని

"వాడు లంచ్ అవర్లో క్యారియర్ కూడా వదిలేసి, ఎటో వెళ్లి పోయాడు మిస్! ఆకల్లేదంట" చెప్పింది ప్రజ్ఞాకుమారి.

వసంత్ ఒక్కడే కాదు, చివరి వరుసలో కూర్చునే పవన్‌సాయి కూడా ఆబ్సెంట్. వాడివీ, వీడివీ కలిపి, స్కూలు బ్యాగులు, క్యారియర్లు కూడా మొత్తం ఒక కుప్పగా, జాహ్నవి దగ్గర ఉన్నాయి.

అంతలో రొప్పుతూ, యిరవై నిముషాలు ఆలస్యంగా వచ్చారు ఆ యిద్దరూ, చెమటలు కక్కుతున్నారు. దాన్ని బట్టి టీచర్ గ్రహించింది, ఏదో కాని పని చేసి వస్తున్నారన్నమాట వీళ్లిద్దరూ.

"వాట్ టాబ్లెట్? పేరు లేదా?"

"ఉంది మిస్ మందుల షాపువాడు ఇచ్చాడు. పేరు మర్చిపోయాం!" అని చెప్పారు ఇంగ్లీషులో

అబద్దాలు నోరివిప్పితే అబద్దాలు. చాకెలెట్లు, మొక్కజోన్న కండెలు, సమోసాలు, చెత్తా, చెదారం యివీ వీళ్ల అసలు తిండి. అని తెలుగులో గొణుక్కుంటూ"తరువాతి పీరియడ్ దాకా క్లాసులోకి రానివ్వనుస్టాండ్ అవుట్ సైడ్ దట్సాల్!" అని గట్టిగా అరిచింది.

"మా క్యారియర్లు మిస్" అంటూ, జాహ్నవికి సైగ చేస్తూ, అవి తీసుకుంటామని ప్రాథేయపడ్డారు కుర్రవెధవలు.

కడుపులో ఎలుకలు పరిగెడుతున్నాయన్నమాట! జాలి వేసింది కపర్ధినికి. కాని యిప్పుడు వాళ్లు తింటున్నట్లు సూపర్‌వైజర్ కంటపడితే



ఇంగ్లీషు మీడియం పబ్లిక్ స్కూలు ఎస్.ఇ.పి. అనగా 'సిప్'అంటారు సంక్షిప్తంగా. అక్కడ స్కూలు ఆవరణలో ఇంగ్లీషే మాట్లాడాలి. ఇంగ్లీషే వినాలి. "నో టెల్గూ టాకింగ్.. యూ నో" అని మాటిమాటికీ వార్నింగ్ యిస్తాడు సార్‌గారు.

సైన్స్ మిస్ ఇంగ్లీషులో కాస్త వీక్. సైన్స్ పాఠాలు బాగా చెబుతుందిఇంగ్లీషులో అడగటానికిలంచ్ అవర్లో తిండి తినకుండా ఎక్కడికి పోయి చచ్చారు? "వేర్ డిడ్ యూ డై?" అంటూ అరిచింది

కడుపులు పట్టుకుని "నో హంగ్రీ..! స్టమక్ మిస్, మోర్ పెయిన్ మిస్!" అంటూ టాబ్లెట్ వేసుకోవడానికి మెడికల్ షాపుకి వెళ్లామని చెప్పారు వాళ్లు.

(ఆయన రిటైర్డ్ హెచ్.ఎమ్. గారు), కపర్ధినికే అరగంట క్లాసు తీసుకుంటాడు.

ఐతే అతని జాడ కానరాలేదు. లోపల ఏ.సి. రూమ్‌లో కరస్పాండెంట్ జయవర్ధన్ బాబుయీ పెద్దాయనకే క్లాసు తీసుకుంటున్నాడల్లే వుంది. సో లైన్ క్లియర్! అన్నమాట, అనుకుంటూ వాళ్లకు పర్మిషన్ యిచ్చింది.

ఆ యిద్దరు పిల్లలూ, కడుపు నోప్పితో మెడికల్ షాపుకి పోలేదు. కడుపుబ్బరంతో దగ్గరలో గల వీడియో గేమ్స్ షాపుకి పారిపోయారు. పవన్‌సాయికి వీడియో గేమ్స్ బాగా అలవాటైనాయి. వసంత్‌కి వాడు గురువు. "ఒక్క గేమే చూపెడతా! రారా! భలే వుంటుంది... ఇక్కడే రామన స్కూలు వెనకాలే... కమాన్

మాన్" అంటూ వాడు లాక్కుపోయాడు. అంతే, వీడి జేబులో వున్న పదిహేను రూపాయలు ఖర్చు అయిపోయాయి. కాని వాడికి ఆ బాధే లేదు.

పిల్లల్ని వీడియో గేమ్స్ ఆకర్షించడంలో తప్పేముంది? పెద్దాళ్లే గంటల తరబడి ఆడుతూ వుంటారు! ఈ వీడియె గేమ్స్, సినిమా హాలు కాంప్లెక్సుల్లా వుంటాయి. టెలిఫోన్ కేంద్రాలలో, కూల్‌డ్రింకుల పార్లర్స్‌లో యివి ఒక ప్రక్క ఆకర్షణా, మరొక ప్రక్క ఆదాయం.

సుధీర్‌కి వీడియో గేమ్స్ ఆడుతూ, సమోసాలు తినడం"ఏ దిల్ మాంగే మోర్" అంటూ కూల్ డ్రింక్స్ త్రాగడం ఒక బలహీనత అయిపోయింది.
"కుర్రాడు తెలివైనవాడే" అంటుంది ఇంగ్లీషు టీచర్. "ఓ సారి చెబితే చాలు, పాఠం సహం వాడి బుర్రకెక్కిపోతుంది. కాని వీడియో గేమ్స్ సెంటర్స్ వాణ్ని రానురానూ మరీ ఆకర్షిస్తున్నాయి. ఫ్రెండ్స్‌కి కూడా అలవాట్లు చేసేస్తున్నాడు" అని టీచర్లు బాధపడుతూంటారు.

వీడియో గేమ్స్ స్కూలుకి పక్కనే వుంటే ఎంత అనర్థమో, సమోసాలు, కూల్‌డ్రింక్స్, కేకులు, పిజ్జాలు, బడ్డీ షాపులు కూడా అంతే అనర్థం! కానీ అవి యేవీ తప్పవు. ప్రభుత్వం అందర్నీ ప్రోత్సహించాలి కదా!

వసంత్,సాయిలకన్నా ముదురు కేసులున్నాయి. క్లాసులో పుస్తకాలు వదిలేసి పారిపోయే స్టేజినుంచి కూడా టెన్త్‌లో వున్న సుధీర్‌బాబు మిత్రబృందం బాగా ఎదిగిపోయారు. ప్రిన్స్‌పాల్ వో సారి వీళ్లను పిలిచిస్కూలు జరుగుతున్నప్పుడు 'ఒక వేలు', 'రెండు వేళ్లు' చూపెట్టి గోడదూకి వెళితే, పర్మనెంట్‌గా టి.సి. యిచ్చి పంపించేస్తానని బెదిరించాడు! అది అది ఉత్తి ఉత్తి అరుపు అని అందిరికీ తెలుసు!

సుధీర్ జేబులో ఎప్పుడూ నోట్ల కట్టలుంటాయి. వాడికి సినిమాల్లో కొన్ని సీనులు మరీ యిష్టం! అమ్మాయిల గుంపుల మధ్య డాన్సులు చేస్తూ, పదిమంది రౌడీలను ఒంటరిగా చితకబాదే హీరోలంటే యిష్టం! నిజంగానే ఆ హీరోలు అలా నిజజీవితంలో వుంటారనిజేబులో డబ్బులుంటేఎవరిచేతైనా ఏ పనైనా చేయించగలం అని నమ్మే అమాయకుడు సుధీర్‌బాబు. అతని తండ్రి ఒక షేర్ బ్రోకర్. తల్లికి బిడ్డలంటే ప్రాణం. పాకెట్ మనీ యెంత కావాలంటే అంత యిస్తుంది.

సుధీర్‌కి వీడియో గేమ్స్ ఆడుతూ, సమోసాలు తినడం"ఏ ధిల్ మాంగే మోర్" అంటూ కూల్ డ్రింక్స్ త్రాగడం ఒక బలహీనత అయిపోయింది.

"కుర్రాడు తెలివైనవాడే" అంటుంది ఇంగ్లీషు టీచర్. "ఓ సారి చెబితే చాలు, పాఠం సహం వాడి బుర్రకెక్కిపోతుంది. కాని వీడియో గేమ్స్ సెంటర్స్ వాణ్ని రానురానూ మరీ ఆకర్షిస్తున్నాయి. ఫ్రెండ్స్‌కి కూడా అలవాట్లు చేసేస్తున్నాడు" అని టీచర్లు బాధపడుతూంటారు.

సుధీర్ డాడీ నొకసారి పిలిపించి ప్రిన్సిపాల్"మీ అబ్బాయికి పైకం అందనివ్వకండి. వీడియో గేమ్స్, కూల్‌డ్రింక్స్, వక్కపొడి యివన్నీ ప్రస్తుతానికి వాడి వీక్నెస్‌లు. ఇవి క్రమేపీ గుట్కాలుగా, సిగరెట్లుగా మారెయో మీరు కాదు కదా, మీ తల్లోని జేజమ్మ కూడా వాణ్ని కాపాడలేదు! మీ యిష్టం"అని హెచ్చరించాడు కూడా.

ఆ వెంటనే సుధీర్ తండ్రి యింటికి ఆగ్రహంగా వెళ్లిఆవేశం తట్టుకోలేక నడుంకున్న బెల్టు తీసి చితకబాదేడు. అనక తలగోడకేసి కొట్టుకుంటూ తనూ ఏడిచేశాడు.

సుధీర్‌కి జ్వరం వచ్చేసింది ఆ దెబ్బలికి. అది తగ్గి వాడు స్కూలుకి వెళ్తున్నప్పుడుబిడ్డ మీద మమకారం కొద్దీ తల్లి వాడికి కొత్త అయిదువందల నోటు ఒకటి యిచ్చింది. అంతేనాఆటోలో స్కూలుకి దిగబెట్టింది. సాయంకాలం స్టడీ అవర్స్ శెలవు పెట్టించి వరీ వెళ్లిపోయింది. "స్కూలు వదిలేకా తిన్నగా యింటికి రారా బాబూ! కోవా కజ్జికాయలిస్తాను" అని కూడా ఆశపెట్టింది.

కానీ సుధీర్ రాత్రి పదిగంటలయినా యింటికి రాలేదు. వాడి పుస్తకాల బ్యాగ్‌ని, కొంతమంది పిల్లలు స్టడీ అవర్స్ నుంచి తెచ్చి తాము యిళ్లకు పోతూ, దారిలో వాళ్ల యింట్లో యిచ్చేసిపోయారు.

ఒక్కగానొక్క బిడ్డ! ఏం అఘాయిత్యం చేసుకున్నాడోననిఫోన్ ఎత్తినది ఎత్తినట్లే పట్టుకొని, వాడి ఫ్రెండ్స్‌కి, వాళ్ల మమ్మీలకు, డాడీలకు ఫోన్ చేస్తూనే వున్నారు వాడి అమ్మా, నాన్నా.

ఒక ఫ్రెండ్ చెప్పాడు"తిరుపతికి వెళ్లిపోతానన్నా"డనివాడి దగ్గర నోట్ల కట్టలు నాలుగున్నాయనీఅక్కడ వీడియో గేమ్స్ పార్లర్ ఓపెన్ చేసివాళ్ల డాడీకి 'పాఠం' చెప్తానన్నాడుట వాడు.

తండ్రి నిలువునా నీరైపోయాడు!

టక్కున్ బీరువా తెరిచి చూశాడు. ఇనప్పెట్టి సొరుగు ఖాళీ! అందులో పెట్టిన అయిదువేల రూపాయిలు మాయం! సినిమాల్లో చూపించినట్టుగా

"గోటు హెల్ డాడీ! టాటా! మమ్మీ" అన్న పెద్ద అక్షరాలు రాసిన తెల్లకాగితం ముక్క ఒకటి, అందులో నుంచి వెక్కిరిస్తున్నట్లు కనబడ్డది. వాడికి అన్నింటి కన్నా వీడియో గేమ్స్ ప్రాణం అయిపోయాయి అన్నమాట!

అదృష్టవశాత్తు ఈ కథ సుఖాంతం అవలేదు. నాలుగురోజుల తర్వాత, తిరుపతి నుంచి అక్కడ పోలీసులు వీళ్ల స్కూలుకి ఫోన్ చేశారు.

"మీ స్టూడెంట్ ఒకడు డబ్బు విచ్చలవిడిగా ఖర్చుపెడుతూ దొరికాడు. ఫలానా ఫలానా పేరు, గుర్తులు చెబుతున్నాడు. వెంటనే రాండి" అంటూ తొందరపెట్టారు.

సుధీర్ మమ్మీ, డాడీ, వెంటనే తిరుమలా ఎక్స్‌ప్రెస్ ఎక్కేశారు. అట్లా సుధీర్బాబు తిరిగి స్కూలుకి రావటానికి పదిహేను రోజులు పట్టింది. ఆ నాడు ఇంటర్‌వెల్‌లో పిల్లలంతా వాడి చుట్టూ మూగారు. వాడి సాహసగాథలు గుడ్లప్పగించి, చెవులు రిక్కించి విన్నారు. పిల్లలికేం తెల్సు? ఇదేదో ఘనకార్యం అనుకున్నారు వాళ్లు. కాని ఈ ప్రలోభాలకు లోనైన పిల్లలితో ఆ తల్లిదండ్రులుటీచర్ పడే బాధలు ఆ దేవుడికే తెల్సు!

ఏమయినా

తమ పిల్లలు బాగుపడాలని...

అమ్మా నాన్నా, గురువూ ఎంత ప్రయత్నించినా... ఈ సిన్మాలు, టీవీలు, రాజకీయాలుమారనంత కాలం తల్లిదండ్రులు ఈ బాధలు తప్పవు. పిల్లలు పాడైపోవడానికి కారణం మీరే! అని ఒకర్నొకరు నిందించుకోవడం తప్ప మరో దారి లేదు!

సుధీర్ బాబు మళ్లీ పారిపోవచ్చు! లేదా వాడిని చూసి ఇంకో బాబు పారిపోవచ్చు! ఆ పారిపోయినవాడు మళ్లా దొరుకుతాడో లేదో వాడికే తెలీదు! మనకెలా తెలుస్తుంది?